# <u>పత్రికా ప్రకటన</u>

తేది.25.05.2018.

## <u>సెల్‌ఫోన్ మరియు ఏ.టి.యమ్ కార్డు ద్వార నగదును దొంగతనానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్</u>

***అతని వద్ధ నుండి సుమారు రూ.25 వేలు విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేసధ్యంలో ది.25.05.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, ఎన్.టి.ఆర్ కాప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు విజయవాడ నగరంలో తోట్లవల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో పెట్రోల్ బంక్ సమీపంలో బైకుపైనుండి పడిపోయిన ఒక వ్యక్తి జేబులోని ఒక సెల్‌ఫోన్ మరియు ఏ.టి.యమ్ కార్డును దొంగలించి దాని ద్వారా నగదును డ్రాచేసినట్లు వెల్లడి కావడంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని, అతని వద్దనుండి సుమారు రూ.25 వేలు విలువ చేసే చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుని వివరాలు :</u>**

1) విశాఖపట్నం జిల్లా, సంబవరముకు చెందిన పాలపర్తి నాగేశ్వర రావు(30)

విచారణలో... పై నిందితుడు వ్యవసాయ కూలిపనులు చేస్తాడు. ఈ క్రమంలో నిందితుడు విజయవాడ తోట్లవల్లూరు వచ్చి తమలపాకుల పనులకు వెళ్ళి కూలిపనులు చేస్తుండగా చెడు వ్యసనాలకు అలవాటు పడి తను కూలిపనులకు వెళ్ళి సంపాదించిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక, తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో 2018 ఫిబ్రవరి నెలలో ఉయ్యూరులో వీరమ్మ తల్లి తిరునాళ్ళు జరుగుతుండగా తిరునాళ్ళకు వెళ్ళి తిరిగి తోట్లవల్లూరు వెళుతుండగా, ఒక వ్యక్తి బైకును ఎక్కి తోట్లవల్లూరు సమీపంలోని పెట్రోల్ బంక్ సమీపంలో దిగి అక్కడ నిలబడి ఉండగా, రాత్రి సుమారు 9 గంటల సమయంలో తల్లి కొడుకులు బైకుపై వస్తూ క్రింద పడిపోగా నేను వారి వద్దకు వెళ్ళి వారిని పైకిలేపినట్లు లేపి, ఆ మగ వ్యక్తి జేబులోని సెల్‌ఫోన్‌ను మరియు ఏ.టి.యమ్ కార్డును దొంగలించి అక్కడ నుండి వెళ్ళిపోయాడు. దొంగిలించిన ఏ.టి.యమ్ కార్డుపైన పిన్‌నెంబర్ ఉండటంతో ఆ కార్డుద్వారా నగదును డ్రాచేయడం జరిగింది.

ఈ రోజు దొంగిలించిన సెల్‌ఫోన్‌ను కూడా ఎవరికైనా అమ్ముదామని ఇక్కడ నిలుచుని ఉండగా సిసియస్ పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు నిందితుడిని ది.25.5.18వ తేది అరెస్ట్ చేసి దొంగిలించిన సెల్‌ఫోన్ మరియు ఏ.టి.యమ్ కార్డుద్వారా డ్రాచేసిన నగదు రూ.25 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>సూచన:</u>** ఏ.టి.యమ్ కార్డు యొక్క పిన్ నెంబర్లు మరియు వ్యక్తిగత సమాచారం బహిర్గత పరిచే విధంగా కార్డులపైన ఎటువంటి వ్రాతలు వ్రాయకూడదు.

--xx--